క్లుప్తంగా

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు

అంబాజీపేట: వినియోగదారుల సౌందర్యాన్ని పెంచే వస్తువులను తయారుచేసే విప్రో కంపెనీ ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు పంపిణీ చేసింది. మండలంలోని వాకలగరువులో విప్రో కంపెనీ ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన విజేతకు మిక్సీ, ద్వితీయ బహుమతిగా కుక్కర్, తృతీయ బహుమతిగా మంచినీటి కెటిల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దింశెట్టి దొరబాబు, ఎంపీటీసీ వాకపల్లి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

రాంబాబుకు సన్మానం

అంబాజీపేట: రిపబ్లిక్ డే పురస్కరించుకుని ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మాచవరం పంచాయితీ శానిటేషన్ మేస్త్రి పితాని రాంబాబును అంబాజీపేట పి.గన్నవరం మండలాల పంచాయతీ కార్మికులు ఆదివారం ఘనంగా సన్మానించారు.

గంజాయితో ఇద్దరి అరెస్టు

మలికిపురం: మండలంలోని గూడపల్లి పల్లిపాలెంలో గంజాయి కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రాజోలు కోర్టుకు పంపినట్లు ఎస్సై హరికోటి శాస్త్రి ఆదివారం తెలిపారు. ఈ కేసులో మందా రవికమార్, కట్టా కిరణ్‌లను కలిగి ఉన్న 50 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిందితులకు కోర్టు రిమాండ్ విధించగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వివరించారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం



బాధితుడు ఆనంద్‌కు సాయం అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

రావులపాలెం: రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై బాధపడుతున్న వ్యక్తికి స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సమితి సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని వెదిరేశ్వరం జగ్గిరెడ్డి కాలనీకి చెందిన నామాల ఆనంద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సేవా సమితి సభ్యులు సమకూర్చిన రూ.13 వేల నగదును ఆదివారం బాధితుడికి ఇంటికి వెళ్లి అందజేశారు.

అనారోగ్య బాధితుడికి శెట్టిబలిజ సేన చేయూత



సత్తిబాబు కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న శెట్టిబలిజ యువశక్తి సంఘ సభ్యులు

మలికిపురం: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని గుడిమెళ్లంక అయ్యవారితిప్ప గ్రామానికి చెందిన జక్కంపూడి సత్తిబాబు కుటుంబానికి గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సంస్థ అండగా నిలిచింది. సంస్థ సభ్యులు సమకూర్చిన రూ.50 వేలను ఆదివారం సత్తిబాబుకు తాలూకా శెట్టిబలిజ సంఘ సీనియర్ నాయకులు గుబ్బల శ్రీనివాస్ అందించారు. ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సంస్థ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మామిడిశెట్టి శ్రీను, గుబ్బల ప్రసాద్, చెల్లుబోయిన సుబ్రహ్మణ్యం, కొణిదెల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

బాలుడి వైద్యానికి ఆర్థిక సాయం

కొత్తపేట: సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా తీవ్రంగా గాయపడిన చోడపనీడి సత్యసాగర్ వైద్యానికి స్థానిక కాంతిభారతి విద్యాసంస్థల బాలలు రూ.10 వేలు అందజేశారు. అలాగే స్థానిక సచివాలయం-5 వలంటీర్లంతా రూ.20 వేలు సేకరించి పంచాయతీ కార్యదర్శి వీవీ రామన్ చేతుల మీదుగా బాలుడికి అందజేశారు.

మహాగజమాల యాత్రను విజయవంతం చేయాలి



మహా గజమాల యాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజోలు: అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ మహాగజమాల యాత్రను విజయవంతం చేయాలని గజమాలయాత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చింతా మహానాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం పొదలాడలో మహాగజమాల యాత్ర పోస్టర్, ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. ఈ నెల 31న ఓడలరేవు నుంచి పేరూరు వై.జంక్షన్ మీదుగా బోడసకుర్రు, పాశర్లపూడి, తాటిపాక, రాజోలు మీదుగా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి యాత్ర జరుగుతుందన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అగ్నికుల క్షత్రియ సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. కోనసీమ, రాజోలు, అమలాపురం తాలూకాలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో సంఘ నాయకులు, భక్తులు తరలివచ్చి మహాగజమాల యాత్రలో పాల్గొనాలని కోరారు.

అవగాహనతోనే కుష్ఠు నిర్మూలన

- ప్రారంభమైన వ్యాధి నివారణ పక్షోత్సవాలు
- ప్రత్యేక యాప్ రూపొందించిన వైద్య, ఆరోగ్యశాఖ



పినపళ్లలో వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ సర్వే నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

ఆలమూరు: కుష్ఠు రహిత సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. వ్యాధి గుర్తించి చికిత్సను అందించేందుకు వైద్యారోగ్యశాఖ, ఆశ, గ్రామ వలంటీర్లు అనునిత్యం కృషి చేస్తున్నారు. కుష్ఠు వ్యాధి బారినపడిన వారికి ప్రాథమిక దశలోనే చికిత్సను అందిస్తే త్వరితగతిన కోలుకుంటారనే వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సూచనల మేరకు పీహెచ్‌సీ సిబ్బంది ఆ దిశగా సేవలను అందిస్తున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకుని ప్రభుత్వం ఈనెల 30 నుంచి వచ్చే నెల 13 వరకూ కుష్ఠు వ్యాధి నివారణ పక్షోత్సవాలు (స్పర్శ) కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అందులో భాగంగా కొత్తపేట, రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల పరిధిలోని సుమారు 24 పీహెచ్‌సీలు ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

లక్షణాలపై అవగాహన తప్పనిసరి

కుష్ఠువ్యాధి లక్షణాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలి. శరీరంపై రాగి రంగు మచ్చలు ఏర్పడటం, స్పర్శ లేకపోవడం, నరాలు ఉబ్బిపోవడం. చెమటలు పట్టకపోవడం వంటి తదితర లక్షణాలు ఉంటాయి. శరీరంలో ఏమైన మార్పులు సంభవిస్తే సత్వరమే సమీప పీహెచ్‌సీని కానీ సామాజిక ఆరోగ్య పోషణ కేంద్రాన్ని కాని సంప్రదించాలి. కుష్ఠువ్యాధి అనుమానితులకు ప్రతినెలా 10వ తేదీన అధునాతన చికిత్స అందిస్తారు. సంబంధిత మందులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయి.

నమోదుకు ప్రత్యేక యాప్

కుష్ఠువ్యాధి పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం నుంచి వ్యాధిగ్రస్తుల గుర్తించి వారి వివరాలను గోప్యంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించింది. పక్షోత్సవాల సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కుటుంసభ్యులు ఫొటోలను తీసుకుని అప్‌లోడ్ చేస్తారు. అలాంటి సమయంలో అనుమానితులెవరైనా ఉంటే మరో విభాగంలో నమోదు చేస్తారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రత్యేకమైన రీతిలో గోప్యంగా చికిత్స అందిస్తారు.

ఆందోళన వద్దు



కుష్ఠు వ్యాధికి అత్యాధునిక చికిత్స అందుబాటులోకి వచ్చినందున వ్యాధిగ్రస్తులు ఆందోళన చెందనవసరం లేదు. కుష్ఠు వ్యాధి రహిత సమాజమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి ఫలిస్తుంది. కుష్ఠు వ్యాధి కేసులు ఏటా తగ్గుముఖం పడుతున్నాయి. వ్యాధిగ్రస్తులు సత్వరమే కోలుకుంటున్నారు.

– కె.భవానీశంకర్, పీహెచ్‌సీ వైద్యాధికారి, పెదపళ్ల

బూత్ కమిటీల ద్వారా ప్రజా సమస్యల గుర్తింపు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు

మామిడికుదురు: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను బూత్ కమిటీల ద్వారా సేకరించి వాటి పరిష్కారానికి కార్యాచరణ చేపడతామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు పేర్కొన్నారు. మండల శాఖ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ అధ్యక్షతన స్థానికంగా ఆదివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో చిట్టిబాబు పాల్గొన్నారు. ఫిబ్రవరి రెండున పి.గన్నవరం మండలం చాకలిపాలెంలో జరిగే భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో చర్చించే అంశాలపై సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి 1న మామిడికుదురు, రాజోలు, పి.గన్నవరం మండలాల్లో జరిగే విస్తారక్ యోజన ద్వారా శక్తి కేంద్రాల్లో ఉన్న బూత్ కమిటీలను పూర్తి చేస్తామన్నారు. ఆ కమిటీల ద్వారా సమస్యలను గుర్తించి ఆయా శాఖాధికారులతో మాట్లాడతామన్నారు. సమావేశంలో పార్టీ నేతలు అడబాల సత్యనారాయణ, విళ్ల దొరబాబు, పితాని శ్రీనివాసరావు, యర్రంశెట్టి సాయిబాబు, వడ్లమూడి ప్రకాష్, అడపా వీరవెంకటరత్నం, పితాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్ర వాటా నిధుల మంజూరుపై సీఎంతో చర్చిస్తా



ముక్తేశ్వరంలో రైల్వే లైన్ కోసం బైక్ ర్యాలీ చేస్తున్న నాయకులు



ఎమ్మెల్యే చిట్టిబాబును కలసిన జేఏసీ నాయకులు

అయినవిల్లి: కోనసీమ రైల్వే ప్రాజెక్టుకు మంజూరు కావాల్సిన రాష్ట్ర వాటాపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో చర్చిస్తానని స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఆదివారం కోనసీమ జేఏసీ బృందం స్థానిక ఎమ్మెల్యే చిట్టిబాబును ముక్తేశ్వరంలో కలిసింది. కోటిపల్లి–నర్సాపురం రైల్వే ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన రాష్ట్ర వాటా నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని నిధులు మంజూరు చర్చించాలని ఎమ్మెల్యే చిట్టిబాబును జేఏసీ నాయకులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సీఎం నుంచి ప్రకటన వచ్చే వరకూ ఈ విషయంపై ఆందోళనలు ఏమీ చేయవద్దని వారికి సూచించారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో జేఏసీ నాయకులు బండారు రామ్మోహనరావు, కరాటం ప్రవీణ్, మధుర నరసింహమూర్తి, పొట్టుపోతు ప్రసాద్, రాయుడు శ్రీరామ చంద్రమూర్తి, కె.సూరిబాబు తదితరులు ఉన్నారు.

రైల్వే లైన్ కోరుతూ బైక్ ర్యాలీ

అయినవిల్లి: కోటిపల్లి– నర్సాపురం రైల్వే లైన్ నిర్మాణం సకాలంలో పూర్తి చేసి, ఇక్కడి ప్రజల చిరకాల కోరిక తీర్చాలనే డిమాండ్‌తో కోనసీమ జిల్లా రైల్వే సాధన సమితి ఆధ్వర్యాన ఆదివారం 60 కిలోమీటర్ల బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని ముక్తేశ్వరం నుంచి సఖినేటిపల్లి వశిష్ఠ గోదావరి వరకూ ఈ ర్యాలీ జరిగింది. రైల్వే లైన్ నిర్మాణం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, తగిన నిధులు మంజూరు చేయాలని సమితి ప్రతినిధులు కోరారు. ముక్తేశ్వరంలో వర్తక సంఘం నాయకుడు గుత్తుల భాస్కరరావు జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అమలాపురం, బోడసకుర్రు, నగరం, తాటిపాక, రాజోలు, మలికిపురం మీదుగా సఖినేటిపల్లి ఫెర్రీకి ర్యాలీ చేరుకుంది. సమితి కన్వీనర్లు బొంతు రమణ, రేవు తిరుపతిరావు, కారెం వెంకటేశ్వరరావు, గంగుమళ్ల శ్రీనివాసరావు, బొంతు బాలరాజు, పరమట శ్యామ్ తదితరులు ర్యాలీకి నాయకత్వం వహించారు.

రైల్వే లైన్ నిధులు మంజూరు చేయాలి

మామిడికుదురు: కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం నిర్వహించిన బైక్ ర్యాలీకి ఆదివారం స్థానికులు మద్దతు తెలిపారు. రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. రైల్వే సాధన సమితి, బాలయోగి ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో గంగుమళ్ల శ్రీనివాసరావు, బొంతు బాలరాజు, బొంతు రమణ, రాయుడు రమణ, వెంకటేశ్వరరావు, బత్తుల సాయి, నూటుకుర్తి సత్యనారాయణ, నల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి గ్రామ ఓఎన్జీసీ సెంటర్ సమీపంలో సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. పోశింశెట్టి వెంకట సూర్యనారాయణ, లక్ష్మీ సత్యశ్రీ దంపతుల సహకారంతో అమ్మవారి ఆలయానికి పుష్పాలంకరణ చేశారు. రోజూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మంగళవారం జాతర సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశామని కమిటీ నిర్వాహకులు తెలిపారు.



గొల్లవిల్లిలో ప్రత్యేక అలంకరణలో సత్తెమ్మ తల్లి

దుస్తుల పంపిణీ

సఖినేటిపల్లి: సఖినేటిపల్లిలంకలోని అగ్నిబాధితురాలు ఆదిలక్ష్మికి నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ మేరకు సుంకరేవులో ఆదిలక్ష్మికి ఈ దుస్తులను ఆయన అందజేశారు. వెంట చల్లా నాగరాజు, యల్లమెల్లి కిషోర్, తాడి రాజేష్, రాపాక శ్రీనివాస్, ఉదయ్, ప్రకాష్, సుగుణాకర్, ముత్యాల నాని, ఈద మనోజ్ పాల్గొన్నారు.

ప్రజల స్పందన సీఎం జగన్‌కే అనుకూలం

- ఎమ్మెల్యే చిట్టిబాబు



క్రాప శంకరాయగూడెంలో మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అయినవిల్లి: ప్రజల స్పందన చూస్తుంటే మళ్లీ సీఎం పదవి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. ఆదివారం అయినవిల్లి మండలం క్రాప శంకరాయగూడెంలో గడపగడపకూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుతున్నాయా లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రథక అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. సీఎం జగన్ ప్రజల కష్టాలు తెలిసిన మహామనిషన్నారు. ప్రతిపక్షాలు విమర్శించేందుకు వీలు లేకుండా పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొక్కా కామేశ్వరరావు, ఎంపీటీసీ గుత్తుల శ్రీరామ్మూర్తి, వైస్ ఎంపీపీ బయ్యా చిన బాబు, యడ్ల కిరణ్‌బాబు, గంజి పేరయ్యానాయుడు, కుడుపూడి రామకృష్ణ, బొంతు రాజేంద్రప్రసాద్, మట్టపర్తి స్వామి, చెల్లుబోయిన శ్రీను, పెట్టా జగన్ వార లక్ష్మీనరసింహరామ్ పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే..



విలేకరులతో మాట్లాడుతున్న మార్గన, దేవిడ్‌రాజు తదితరులు

కొత్తపేట: మండలంలోని పలివెలలో టీడీపీ నాయకులు రోడ్డు నిర్మాణం పేరుతో అక్రమ మట్టి తవ్వకాలపై అధికారులు కేసులు నమోదు చేస్తే, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అక్రమ కేసులు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు విమర్శించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్గన గంగాధరరావు రాష్ట్ర పార్టీ నాయకుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ మునునూరి వెంకటేశ్వరరావు తదితరులతో కలసి విలేకరులతో మాట్లాడారు. జగనన్న కాలనీకి చెందిన మట్టిని అక్రమంగా తరలిస్తుంటే అధికారులు అడ్డుకుని కేసులు నమోదు చేస్తే, వారి అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకు, వైఎస్సార్ సీపీపై బురద చల్లుతూ, అక్రమ కేసులు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. జరిగిన వాస్తవాలపై రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు వారి విధి నిర్వహణలో భాగంగానే తగు చర్యలు తీసుకున్నారే తప్ప వారిపై అధికార పార్టీ నాయకుల ఒత్తిడి గాని, ప్రమేయం గాని లేదన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి హయాంలో పలివెలలో జరిగిన అభివృద్ధిని ఎంపీపీ మార్గన వివరించారు. గ్రామంలో రోడ్డు నిర్మాణం అంటున్నారు. అసలు ఏ నిధుల నుంచి ఆ రోడ్డు పనులు ప్రారంభించారు? అని ప్రశ్నించారు.



గురువులతో విద్యార్థుల సమ్మేళనం

విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్రేయపురం: పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి తమ గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని పరస్పరం చిరునవ్వులు చిందించారు. ఆత్రేయపురం మహాత్మా గాంధీ పాఠశాలలో 1985–88లో పదో తరగతి, కాలేజీలో కలసి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అదే హైస్కూల్‌లో సమావేశమయ్యారు. 100 మంది విదార్థులు నిర్వహించుకున్న ఈ సమ్మేళనం ఎందరికో ఆదర్శప్రాయమైంది. ఆనాటి విద్యార్థులు తమ మధురస్మృతులను నెమరువేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సభలో కరస్పాండెంట్, సెక్రటరీ పీఎస్ రాజు పాల్గొని ఆనాటి విద్యార్థుల తీపి జ్ఞాపకాల్లో పాలుపంచుకున్నారు. తర్వాత ఈ సభ వేదికపై గురువులను సత్కరించారు.

నేడు సుబ్రహ్మణ్యస్వామికి కుంభాభిషేకం

మామిడికుదురు: బి.దొడ్డవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లీ, దేవసేన సమేత బాలసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కుంభాభిషేకం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపకుడు చెల్లుబోయిన నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. దీనిలో భాగంగా ఉదయం వైనతేయ తీరానికి వెళ్లి గోదావరి జలాలు తీసుకువచ్చి అభిషేకం నిర్వహిస్తామన్నారు. తదుపరి ఆలయ శిఖరంపై బూరెలు వేస్తామన్నారు. మధ్యాహ్నం హోమం, శాంతి కల్యాణం జరుగుతుందన్నారు. ఈ పూజలకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

రోడ్డు వేశారు.. స్తంభాలు మరిచారు..

- అదే కోవలో ఆర్అండ్‌బీ భవనం



మొగలికుదురు రోడ్డులో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు



మొగలికుదురులో రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న ఆర్అండ్‌బీ సెక్షన్ భవనం

మామిడికుదురు: రాజోలు మండలం శివకోడు నుంచి పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి వరకు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డును పక్కా సిమెంట్ కాంక్రీట్ రోడ్డుతో పాటు బ్లాక్‌టాప్‌తో చక్కగా అభివృద్ధి చేశారు. 13 కిలోమీటర్ల పొడవు, ఏడు మీటర్ల వెడల్పు, దానికి అదనంగా మరో రెండు మీటర్ల మేర బెర్ములతో రోడ్డును పక్కాగా తీర్చిదిద్దారు. దీనికి గాను రూ.12.50 కోట్లు ఖర్చు చేశారు. ఈ పనులు పూర్తి చేసి ఏడాది దాటింది. అంతా బాగుంది. కానీ ఈ రోడ్డులో ఉన్న 22 విద్యుత్ స్తంభాలను మాత్రం తొలగించుకుండా వదిలి వేయడంతోనే అసలు చిక్కొచ్చి పడింది. ఈ విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. వీటిని ఢీకొని పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. ఇద్దరు మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. తాటిపాక సెంటర్ నుంచి మొగలికుదురు వైపు 11 విద్యుత్ స్తంభాలతో పాటు ఒక ఆర్అండ్‌బీ సెక్షన్ భవనం రోడ్డుకు అడ్డుగా ఉన్నాయి. వీటితో పాటు తాటిపాక సెంటర్ నుంచి వాడ్రేవుపల్లి వైపు మార్గంలో మరో 11 విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా పరిణమించాయి. వీటిని తొలగించాల్సి ఉంది. విద్యుత్ స్తంభాల తొలగింపు అంశం ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఉంది. వీటిని తొలగించేందుకు ఆర్అండ్‌బీ నుంచి సొమ్ములు చెల్లించాలని విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆర్అండ్‌బీ అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఈ వ్యవహారం అంతా జరిగి ఏడాది దాటింది. కానీ ఆర్అండ్‌బీ అధికారుల నుంచి సొమ్ముల చెల్లింపునకు సానుకూల సంకేతాలు రాలేదని ఏపీఈపీడీసీఎల్ అధికారులు చెబుతున్నారు. తాము పంపించిన నోటీసులకు అనుగుణంగా సొమ్ములు చెల్లిస్తే విద్యుత్ స్తంభాలు తొలగిస్తామని సంబంధిత శాఖ ఉద్యోగులు చెబుతున్నారు. ఈ రెండు శాఖల మధ్య ఉన్న వివాదం ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. ప్రజా ప్రతినిధులు సైతం దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడినా ప్రయోజనం లేకుండా పోయింది. దీనిపై రెండు శాఖల అధికారులు తక్షణం స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలతో పాటు ఆర్ అండ్‌బీ సెక్షన్ భవనం తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ సత్యనారాయణ, ఏడీఈపీడీసీఎల్ ఇన్‌చార్జ్ ఏఈ వై.వెంకటేశ్వరరావును ‘సాక్షి’ వివరణ కోరగా ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి అక్కడ నెలకొన్న సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



అంతర్వేదిలో తీర్థం ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాపాక

సఖినేటిపల్లి: అంతర్వేది తీర్థంలో ఉత్సవ ఏర్పాట్ల గురించి అమలాపురం ఆర్డీవో వసంతరాయుడు, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు వేర్వేరుగా పరిశీలన చేశారు. ఉత్సవ ఏర్పాట్ల గురించి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ వారికి వివరించారు. ప్రధానంగా కల్యాణ వేదిక వద్ద ప్రొటోకాల్ ప్రకారం తీసుకునే చర్యలను, భక్తుల క్యూ, వీఐపీల క్యూ గురించి ఏసీ వారికి వివరించారు. వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని సన్నిధిలో జూనియర్ సివిల్ జడ్జి



రాజమహేంద్రవరం జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మి

అయినవిల్లి: విఘ్నేశ్వరుని రాజమహేంద్రవరం మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి ఆదివారం దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆమెను వేదపండితులు వేదమంత్రాలతో సత్కరించి స్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

వశిష్ట సేవాశ్రమంలో విగ్రహాల ప్రతిష్ఠ



పల్లిపాలెంలో సేవాశ్రమంలో నిర్వహించిన పలు ప్రతిష్ఠల్లో పాల్గొన్న ప్రసాదరాజు తదితరులు

సఖినేటిపల్లి: అంతర్వేది ఏటిగట్టు దిగువన పల్లిపాలెం గ్రామ పరిధిలోని వశిష్ఠ సేవాశ్రమంలో సకల దేవతల ప్రాణప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా గత రెండు రోజులుగా విశేష కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆశ్రమ గురువు ప్రసాదరాజు ఆదివారం తెలిపారు. ఇందులో భాగంగా ప్రముఖులతో చతుఃషష్ఠి యోగిని మహాప్రాకార మండపం ఉద్ఘాటన, అక్షర సహిత నక్షత్ర దేవతా ప్రతిష్ఠ, గోపుర కలశ ప్రతిష్ఠ ధ్వజస్తంభ ప్రతిష్ఠలు కనుల పండువగా చేశామన్నారు. వీటితో పాటు కమలాత్మకాదేవి ప్రతిష్ఠ, రుగ్వేద గోపుర కలశ ప్రతిష్ఠ, తారాదేవి ప్రతిష్ఠ నిర్వహించినట్టు గురువు ప్రసాదరాజు అన్నారు.

మోదీ పాలనలో అన్ని విధాలా అభివృద్ధి

పి.గన్నవరం: ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా అన్నారు. బెల్లంపూడిలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీవీలో ప్రధాని మన్‌కీ బాత్ ప్రత్యక్ష ప్రచార కార్యక్రమన్ని పార్టీ శ్రేణులు తిలకించారు. కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ డీజిల్ వ్యాపారంపై ఫిర్యాదు

సఖినేటిపల్లి: అంతర్వేది ఏరియాలో ప్రభుత్వం నుంచి ఏ విధమైన అనుమతులు లేని బయోడీజిల్ బంకుల ద్వారా అక్రమంగా డీజిల్ వ్యాపారం సాగిస్తున్నారని పౌరసరఫరాల అధికారులకు ఫిర్యాదు చేసినట్టు వినియోగదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాస నగేష్ ఆదివారం తెలిపారు.

బెల్లం బట్టీ దగ్ధం



తాటిపాకలో దగ్ధమైన బెల్లం బట్టీ

రాజోలు: బెల్లం కట్టలు భద్రపరిచేందుకు వినియోగించే బెల్లం బట్టీ ఆదివారం ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. తాటిపాక గ్రామానికి చెందిన పాటబళ్ల బలరాంకు చెందిన సుమారు 250 బెల్లం కట్టలు అగ్నికి కాలిపోయాయి. సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగిందని అగ్నిమాపక అధికారి గణేశ్వరరావు తెలిపారు. బట్టీ నుంచి మంటలు వ్యాపించడంతో స్థానికులు సమాచారం ఇచ్చారని హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశామన్నారు.

యాత్రలు ఎందుకో వారికే తెలియదు

మలికిపురం: తెలుగుదేశం, జనసేన పార్టీలు యాత్రలు ఎందుకు చేస్తున్నారో వారికే తెలియదని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మంగెన సింహాద్రి పేర్కొన్నారు. ఆదివారం ఆయన లక్కవరంలో మాట్లాడుతూ ఆ పార్టీల నాయకులు వైఎస్సార్ సీపీని తిట్టడానికే యాత్రలు చేస్తున్నారు తప్ప ప్రజలకు ఏం చేస్తారో హామీలు ఇవ్వడం లేదని అన్నారు. పవన్‌కల్యాణ్‌తో పాటు నారా లోకేశ్ యాత్ర కూడా ఇలానే ఉందని ఆయన అన్నారు.